


**నిబంధనల ప్రకారం ఖైదీలకు సౌకర్యాలు**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 26 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# భూ భద్రతకు భూభారతి చట్టం

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భూమి భద్రత కోసం భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల్లో భూభారతి చట్టం అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్య బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. భూభారతి చట్టంతో రైతులకు చాలా మేలు జరుగుతుందని, గతంలో ధరణిలో ఉన్న సమస్యలన్నింటికి ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయని అన్నారు. 80శాతం భూ సమస్యలు తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని, పది శాతం ఆర్డీవో స్థాయిలో, అప్పటికీ పరిష్కరించబడని తీవ్రమైన సమస్యలు కలెక్టర్ స్థాయిలో పది శాతం పరిష్కరించబడుతాయని అన్నారు. గతంలో లాగా సీసీఎల్‌కు వెళ్లాల్సి అవసరం లేదన్నారు. అధికారులకే అధికారాలను ప్రభుత్వం అప్పగించిందని హర్షం వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య వస్తే ధరణిలో సవరణలు చేయడం చాలా కష్టతరంగా ఉండేదని ఇందుకు ప్రజలు అయోమయానికి, ఇబ్బందులకు గురయ్యే వారని తెలిపారు. ఎక్కడైతే తప్పు జరుగుతుందో అక్కడే సవరించే అధికారం ప్రభుత్వం ఇవ్వడం శుభపరిణామమన్నారు. దీని వల్ల అధికారుల్లో పాలనాదక్షతతోపాటు చిత్తశుద్ధి వస్తుందన్నారు. తద్వారా పొరపాట్లు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. సాదా బైనామా, ఆర్‌వోఆర్ తప్పులు నమ్మకాల మీద భూమి అమ్మకాలు, కొనుగోలు జరిగేవని, దాని వల్ల ప్రస్తుతం భూమి ధరలు పెరగడం వల్ల స్వార్థం పెరిగిందని తద్వారా భూ సమస్యలు పెరిగిపోయాయని, దీనిని దృష్టిలో పెట్టుకోని ప్రభుత్వం ఎవరైతే కబ్జాలో ఉన్నారో వారికి భూపట్టాలు అందించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భూ ఆధార్ ద్వారా అన్ని సక్రమంగా అమలు చేసేందుకు పాస్ బుక్‌లో పట్టాదారుని పూర్తి వివరాలతోపాటు నక్ష ఉండడం వల్ల భూమికి భద్రత ఉంటుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో భూ సమస్యలతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న అదనపు కలెక్టర్ నారాయణ్అమిత్‌ను, తహసీల్దార్ హరిబాబును ఆమె అభినందించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, వాటిని ప్రజల్లో తీసుకెళ్లడంలో మనం వెనుకబడి ఉన్నామన్నారు. ఇప్పటికైనా మన మధ్య నెలకొన్న విభేదాలను మానుకోని అందరం కలిసికట్టుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం, గ్యాస్ సబ్సిడి, రుణమాఫీ, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, నేట భూభారతి చట్టం ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసే కార్యకర్తను విస్మరించదని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ అప్పులను తీర్చడంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను తూ.చా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాకముందు దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిత పాలనలో ఏ విధంగానైతే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించామో అంతకుమించిన ప్రజాపాలన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యూసుఫ్‌అలీ, రెవెన్యూ సిబ్బంది సత్యనారయాణ, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బండి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

# ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం

**అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్**




**సాదాబైనామా దరఖాస్తులు క్రమబద్ధీకరించి**

# రైతులకు భూహక్కులు

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**




**ప్రజాపక్షం/మునగాల:** రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికో పోవాల్సిన అవసరంలేదని, అధికారులే మీ గ్రామానికి వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో చాల సమస్యలు పరిష్కారం కాలేదని, రైతులు ఆందోళనలో ఉన్నారని తెలంగాణ ప్రభుత్వం ఆలోచించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణిపై కమిటివేసి 18 రాష్ట్రాలలో పరిశీలించి నిపుణులు, రిటైర్డ్ రెవిన్యూ అధికారులతో మేధావులతో సలహాలు, సూచనలు తీసుకుని ముసాయిదా పబ్లిక్ డోమైన్‌లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించి అద్భుతమైన భూభారతి చట్టం రూపొందించినట్లు తెలిపారు. గతంలో గ్రామంలో గ్రామస్థాయిలో విఆర్‌వో, విఆర్ఎలు ఉండి భూ సమస్యలు పరిష్కరించారని, ధరణిలో అమలులో విఆర్‌వో వ్యవస్థను రద్దు కావడంతో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికి చెప్పాలో తెలియక తహసిల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల చుట్టు తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళాలి అని చెప్పేవారు అని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకు రావాలంటే చాల ఇబ్బందిపడేవారు అని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ మామిడి తోరణాలతో పండుగ వాతావరణంలో భూభారతి సదస్సులు నిర్వహించడం చాల సంతోషంగా ఉందన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామ పాలనాధికారులు రాబోతున్నారని సమస్యలు గ్రామస్థాయిలోన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చ ఏయగానే సర్వేమ్యాప్‌ని పాస్ పుస్తకంలో ప్రింట్ ఇస్తారని అన్నారు. అంతకు ముందు మండలంలోని తాడ్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దాట్ల రాములమ్మ, బాణోతు ఉమ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయల పడ్డాయా అని అడిగితే మాకు లక్ష రూపాయలు వచ్చాయని సంతోషంగా లబ్ధిదారులు కలెక్టర్‌కు వివరించారు. అక్కడే ఆడుకుంటున్న మాలోతు మోక్షిత్, చరణ్య, మహేష్ లకు నోట్‌బుక్స్, పెన్నులు ఇచ్చి బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష, ఎంపీడీవో రమేష దీన్‌దయాల్, మార్కెటింగ్ కమిటి ఎడిఎ యల్లయ్య, డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కందిబండ సత్యనారాయణ, చంద్రయ్య, రామిరెడ్డి, డాక్టర్ రవీందర్, కార్యదర్శి రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బోడంగిపర్తికి 56 ఎల్ఇడి వీధి లైట్లు మంజూరు

**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి 2లక్షల రూపాయల వ్యయంతో 56 ఎల్ఈడి వీధి లైట్లు మంజూరు కావడం జరిగిందని మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం తెలిపారు. శుక్రవారం అట్టి ఎల్ఈడి లైట్లను మండల కాంగ్రేస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండ సుజాఉద్దీన్ బోడంగిపర్తి గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి వెంకన్న, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** 27వ తేదీన వరంగల్ ఎలకతుర్తిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి నియోజకవర్గం ప్రజలు పాల్గొనాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమసు రమేష్, పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర, చందుపట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ చందుపట్ల రాజేశ్వర రావు, పిఏసిఎస్ డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి, అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, మోతే మనోహర్, రాగుల కార్తీక్, యట గణేష్, ఆనంద్, వెంకటేష్, చందు, నరేష్, సన్నీ పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**ప్రజాపక్షం/చండూరు:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలోకి వెళ్ళి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని ఎంపిడివో బి.యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని బంగారిగడ్డ ,గొల్లగూడెం గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఎంపికలో ఎలాంటి అవకతవకలు పోరపాట్లు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ గ్రామం పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి, గొల్లగూడెం పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** తల్లిదండ్రులను పోషించే భాధ్యత తమ పిల్లలదే అని సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కానుగుల రాము అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అడ్డగూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు అవగాహన కల్పించిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, అడ్డగూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం నియమావలికి సంబందించిన ఫ్లెక్సీ, గోడపత్రిక పోస్టర్స్, తహశీల్దార్ శేషగిరిరావు చేతులమీదుగా కార్యాలయంలో, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు చేతులమీదుగా కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. వారీ కార్యాలయాలలో గోడపత్రికలు అంటించి, ఫ్లేక్సలు ఏర్పాటు చేశారు. లక్ష్మి దేవికాల్వ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అతికించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల శాఖ అధ్యక్షులు కానుగుల రాము మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలే పోషణ కల్పించి ఎలాంటి ఇబ్బందులు, బాధలు రాకుండా చూసుకోవాలని వారు అన్నారు. వృద్ధాశ్రమంలో చేర్పించవద్దని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షుడు కానుగుల రాము, కార్యదర్శి బైరెడ్డి రాంరెడ్డి, సభ్యులు కొలుగూరి రాములు, బండి యాదగిరి, కంచుగట్ల వీరయ్య, గండమాల సాయిలు, కోరేపు సోమయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రపంచ మలేరియా దినోత్సవం 25 ఏప్రిల్ 2025ను పురస్కరించుకొని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా.మనోహర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.మనోహర్ మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ఓ నిర్ణయం ప్రకారం 2030కి మలేరియాను అంతమెందించాలని Malaria Ends With Us: Reinvest, Reimagine, Reignite. థీమ్‌తో ముందుకు వెళ్లాలని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాను మలేరియా రహిత జిల్లాగా ముందు వరుసలో నిలపుటకు ప్రతి ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌లు, వైద్యాధికారులు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేని తప్పక నిర్వహించాలని, దోమలకు పుట్టినిల్లు అయిన నీటి నిలువలు ఉండకుండా చూడాలని, పెద్ద పెద్ద నీటి నిల్వలు తొలగించలేని వాటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, చిన్న చిన్న నీటి గుంతలను పూడ్చి వేయాలని, ఇంకా చిన్న చిన్న నీటినిలువలపై మూతలు పెట్టాలని లేదా ధిమోపాస్ డైలుట్ చేసి మురుగు నిటిగుంతలో చల్లారని తెలిపారు. కూలర్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ఇంటి చుట్టూ ఉండే ప్రదేశంలో కొబ్బరి బోండాలు, టైర్లు, డబ్బాలు, నీళ్లు నిలిచే ఎటువంటి సామాగ్రి లేకుండా తొలగించాలని తెలిపారు. జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయి శోభ మాట్లాడుతూ ప్రజలకు దోమ కాటు ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడువాపు చికూన్ గున్యా, జీకా లాంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువు ఐన దోమలను వ్యాప్తి చెందకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.శిల్పిన్, డా.వీణ, డా.సుమన్ కళ్యాణ్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అంజయ్య మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సబ్ యూనిట్ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వాసుపత్రికి అప్పగించాలి

### ఈనెల 28న కలెక్టరేట్ కార్యాలయంలో మండుటెండలో దీక్ష చేయనున్న సామాజిక కార్యకర్త

**ప్రజాపక్షం/కోదాడ:** అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించాలని లేకుంటే ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మండుటెండలో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసనదీక్ష చేయనున్నట్లు సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కొల్లు వెంకటేశ్వర రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్యతో కలిసి మాట్లాడారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యాక్రాంతమైందని, తాను గత ఎన్నో ఏళ్లుగా పూర్తి ఆధారాలతో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరు పట్టించుకున్న పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కాని, వ్యక్తిగతంగా ఎవరిపైన ఎలాంటి స్వార్ధంలేదని అన్నారు. అన్ని ఆధారాలు ఉండికూడా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కబ్జాకు గురికావడం, దానిని కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండటం క్షమించరాని నేరమన్నారు. 100 పడకల ఆసుపత్రి పూర్తయితే అన్యాక్రాంతమైన భూమిని తిరిగి స్వాదీనం చేసుకోవడం కష్టతరమవుతుందని , ఇది తన పోరాటం చివరి అంకమని, ఇక చేసేదేమీలేకనే విసుగుచెంది దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.





## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** ఉద్యోగుల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సెవెన్ స్టార్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలో వస్తే మూడు నెలల్లో పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని చెప్పిన హామీ నేటికి అమలు కాలేదన్నారు. ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ బిల్లులతో పాటు వచ్చే డిఎల్, పిఆర్‌సి కమిటీ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి నెల 500కోట్ల చెప్పున ఉద్యోగుల బిల్లులు పెండింగ్‌లో ఉంటున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ జెఎసి జిల్లా చైర్మన్ ఎస్‌కె జానిమియా, అడిషనల్ జనరల్ సెక్రటరీ తంగేళ్ళ జితేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ జెఎసి చైర్మన్ భూక్య పాండు నాయక్, డిప్యూటి సెక్రటరి దున్న శ్యామ్, కో చైర్మన్ వీరన్న, లక్కపాక ప్రవీణ్, జహంగీర్, డి స్వప్న, రవీందర్ బాబు, సతీష్, వెంకన్న, సైదులు, ఆకాశ్ వర్మ, రవి పాల్గొన్నారు.

## మీ పిల్లలను బడిలో చేర్పించండి



**ప్రజాపక్షం/కోదాడ:** మా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను చెబుతునాం మీ పిల్లలను మా బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రైవేట్ పాఠశాల నుండి వచ్చిన శ్రీరాముల వీర వెంకటమోక్షితచారి 2025/26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో చేరారు. ఇంకా చాలమంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలనే సంకల్పంతో మేము పనిచేస్తున్నామని, మా పాఠశాలలో పిల్లలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కె ఖాజామియా, వేణుకుమార్, శ్రీనివాస్, బడుగుల సైదులు, సందీప్‌రెడ్డి, జాని, విజయ పాల్గొన్నారు.

## లక్ష్మీనాథునికి పుష్పాలంకరణ సేవ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మున్సిపాలిటి పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తర శతనామవళి చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు రఘువరన్ ఆచార్యులు మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 27న ఎమ్మెల్సీ సత్యం అభినందన సభ జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** ఈ నెల 27న మునుగోడు మండల కేంద్రంలోని పిఆర్ ఆర్ గార్డెన్ లో శాసన సభ్యుల కోటలో ఎంఎల్‌సిగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అభినందన సభను జయప్రదం చేయాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గారవ అతిధిగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎంఎల్ఏ పల్లా వెంకట్‌రెడ్డి హాజరవుతున్నందున చండూరు మండల సిపిఐ నాయకులు , అభిమానులు అంద రూ పాల్గొని అభినందన సభను జయప్రదం చేయాలని సతీష్ కోరారు.



## పేదలకు అన్నదానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వేసవికాలంలో పేదలకు, యాచకులకు, మానసిక వికలాంగులకు సామాజికవేత్త ధీరావత్ హన్యానాయయక్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఆకలికి, దాహానికి ఇబ్బందులు పడవద్దన్న ఉద్ధేశ్యంతో పట్టణంలోని పేదలకు ఫెయిత్‌బంజారా ఆధ్వర్యంలో అన్నదానం చేసినట్లు తెలిపారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరు తమవంతుగా పేదలను ఆదుకోవాలన్నారు.

## రైల్వే కూలీ యాప్‌ను తొలగించాలని వినతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైల్వే శాఖలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ రైల్వే కూలీయాప్‌ను తొలగించిన రైల్వే పోర్టర్లకు వృత్తి రక్షణ కల్పించాలని కోరుతూ జాతీయ పోర్టర్ల సంఘం నాయకులు శుక్రవారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ తారకేశ్వర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మంగ్యానాయక్, అశోక్‌లు మాట్లాడుతూ 20 ఏండ్ల క్రితం రైల్వే శాఖ ఎంపిక చేసిన ఆయా రైల్వేస్టేషన్లలో పోర్టర్లను నియమించారని, ఎన్నో ఏండ్లుగా రైల్వేశాఖను నమ్ముకోని పనిచేస్తున్న పోర్టర్లను రెగ్యులర్ చేసి శాఖలో ఉద్యోగాలు కేటాయించాలని కోరారు. ప్రైవేట్ యాప్ కారణంగా పోర్టర్లకు కనీస ఉపాది కోల్పోయే పరిస్థితి దాపురించిందన్నారు. కార్యక్రమంలో రవీందర్, సైదానాయక్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కాశ్మీర్‌లోని పెహల్గాం పర్యాటకులపై విచక్షణారహితంగా ఉగ్రదాడిలో 26 మందిని బలిగొన్న ఘటనకు నిరసనగా శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో మదీనా మస్జిద్‌లో జుమా ప్రార్ధనలు నిర్వహించి ఉగ్రవాద దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలి అని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్ని భారతదేశ నుండి తరిమివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ అస్గర్ అలీ మహమ్మద్ అలీ షరీఫ్ సయ్యద్ సాదక్ మొహ్మద్ అజ్జర్ అబ్దుల్ రహీమ్ మొహమ్మద్ ఖయ్యూమ్ సయ్యద్ వహీద్ సయ్యద్ ఖాజా సయ్యద్ అబ్బాస్ సయ్యద్ ఫరాద్ సయ్యద్ ఆమ్జాద్, మొహమ్మద్ సమీర్ సయ్యద్ అన్వర్ అబ్దుల్ రెహన్ అబ్దుల్ ఫారన్ మొహమ్మద్ హాజీ తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఏఐసీసీ, పీసీసీ, డిసిసి పిలుపు మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి మండలం లోని బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయి గూడెం, జమ్మాపురం గ్రామాల్లో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహనీయులను విస్మరించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పై అహంకార పూరిత మాటలు క్షమించరానివని, రాజ్యాంగ మార్పుకు బిజెపి కుట్రలు చేస్తుందని, మనుస్మృతిని అమలు చేయాలని యోచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుండ్లపల్లి భరత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకట్ స్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎస్సీ సెల్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, మాజీ ఎంపిటిసి రాంపల్లి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోట మహేందర్ పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

**ప్రజాపక్షం/వలిగొండ :** పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రముకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్‌కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా, ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా, ఎండి ఎస్దాని, మక్సూద్ ఖాన్, ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్, ఆజం, ఆరిఫ్, జాహేద్,అబ్బు,జమీర్ పాల్గొన్నారు.




## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** ఈనెల 27న ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలో వస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా నమోదు సేకరణ

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం ధ్యేయంగా వలిగొండ మండల కేంద్రం లోని శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు తమ ఉద్యమ నేపథ్యాన్ని సంబంధించిన ఆధారాలను బయోడేటాగా నింపి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు నేటి నుండి మే 5వ తేదీ లోగా అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. తొలి బయోడేటా నమోదు పత్రాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ ఫోరం నాయకులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య (బొంబాయి) అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఎజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ఎజీఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ ఏప్రిల్ 27నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఇప్పటి వరకు ఒకే సామాజికవర్గానికి సంబందించి వారే పార్టీ అధ్యక్ష పదవిని అనుభవించారని అన్నారు. బీసీలకు బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి ఇస్తామని, లేదా బీసీని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవిలో కూర్చొబెడ్తామని హామి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, మహేష్‌గౌడ్, శంకర్, మధు, శరత్, సురేష్, అంజి, కృష్ణ, నాగార్జున, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన గుండాల వెంకటయ్య ముత్యాలమ్మ దంపతుల ఏకైక పుత్రుడు రాజేష్‌యాదవ్ వివాహం దోనియాల గ్రామ వాస్తవ్యులు ఉగ్గపల్లి బుచ్చయ్య లక్ష్మమ్మ దంపతుల కనిష్ఠ పుత్రిక శిల్పతో శుక్రవారం చిలకమర్రి మండల పరిధిలోని ప్రేమ్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్ళు ఆయ్యురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు గంధం సురేష్, మూడావత్ మంగ్యానాయక్, కాంగ్రెస్ మండల నాయకులు రమావత్ రాజు, విప్పలపల్లి జితేందర్‌యాదవ్, కూర సిద్దు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఏపిఎస్ ఆర్టీసికి చెందిన బస్సు ఢీకొని బైక్ పై వెలుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుమల మండలానికి చెందిన వంగాల లవయ్య చారి(48) తన బంధువుల ఇంటికి దేవరకొండకు వెళ్ళి వారిని కలిసి తిరిగి స్వగ్రామంకు వెళుతుండగా మార్గమధ్యలో చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన ఏపిఎస్ ఆర్టీసి బస్సు అదుపుతప్పి అతన్ని ఢీ కొనడంతో తల పగిలి, ఎడమ కాలు, ఎడమ చెయ్యి విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య వంగాల మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారన చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## రేషన్ కార్డుల మంజూరుతో హర్షం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట మేరకు నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా వివాహం అయిన వారికి కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు, ఇది వరకే వివాహం అయిన వారికి కూడా వారి పిల్లలపేర్లు కూడా నమోదు అయితున్నాయని అన్నారు. పది సంవత్సరములుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు కాలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దరఖాస్తులు తీసుకొని అర్హులైన వారికి నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేసిందని త్వరలో వాటిని పంపిణి చేయనున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/గుండాల:** ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని గుండాల మండలం సుద్దాల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొండపల్లి మొగిలాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సినియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/గుండాల;** నేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం 2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిప్యూటి తహశీల్దార్ నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య , జిల్లా కలెక్టర్ హాజరు కానున్న నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆమె సూచించారు.

## తీవ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీ




**ప్రజాపక్షం/హాలియా:** పహాల్గాంలో జరిగిన తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం హాలియా సెంటర్లో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో పహాల్గంలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం ప్రకటించి తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ నిరసనగా ఈ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు మజాహర్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, అంజద్ ఖాన్ మహమ్మద్ హమీద్,రషీద్ మహమ్మద్,అజీమ్, గౌస్,అబ్రార్,ఖలీల్,ఆసీఫ్, ఇమ్రాన్,జాహెద్,సులేమాన్,సయ్యద్,అలీ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌కు బయలుదేరిన సైకిల్ యాత్ర

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సూర్యాపేట నుండి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పట్టణ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కీసర వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ యాత్రకు ప్రజల నుండి భారీ స్పందన వస్తుందని తెలిపారు. యాత్రకు కొరివి వీరన్న, ఎల్గూరి రాంబాబులు మార్గమధ్యలో మజ్జిగ పంపిణీ చేసి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి సాయికిరణ్, వెన్న రవితేజరెడ్డి, మంద కమలాకర్, దొనకొండ నరేష్, కొమ్ము ప్రవీణ్, గొనే అశోక్, రుద్రారపు నాగరాజు, రాకుఉరి సైదులు, ప్రభాకర్, శివరామకృష్ణ, గణేష్, గట్టు సాయి, దేశగాని శ్రీనివాస్ గౌడ్, శివ గణేష్ పాల్గొన్నారు.



## కుంభమేళా తలపించేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** కుంభమేళా తలపించేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించనునట్లు ఆ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజా వ్యతిరేకతను వరంగల్ సభ వేదికగా చేసుకుని ఎండగట్టనున్నట్లు తెలిపారు .చాలా పార్టీలు పుడుతూ ఉంటాయి. పోతూ ఉంటాయి కానీ బిఆర్ఎస్ లక్ష్యాన్ని ముద్దాడిందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా చరిత్రలో నిలిచిందన్నారు.పార్టీని అన్నవాళ్లు ఆగమయ్యారే తప్ప బిఆర్ఎస్ ఆగం కాలేదన్నారు.14 ఏళ్లుగా ఉద్యమం పదేళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం ఏ పాత్ర అయినా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రారంభించిన పథకాలు మిషన్ భగీరథ మిషన్ కాకతీయ రైతుబంధు వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. సమావేశానికి ముందుగా బిఆర్ఎస్ నాయకుడు మహేశ్వర శ్రీనివాసచారి కూతురు వివాహానికి 50,000 రామవత్ మధు ,రామవత్ హరి 5వేల ఆర్థిక సహాయాన్ని రవీంద్ర కుమార్ చేతుల మీదగా అందజేశారు . వివాహ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏలుగూరి వల్లపు రెడ్డి,రేటినేని ముత్యంరావు ,అర్వపల్లి నరసింహ బొడ్డుపల్లి మహేందర్ ,మాద సుధాకర్ గౌడ్ ,ఎర్ర యాదగిరి రాయనబోయిన శ్రీను,రామావత్ హరి,రంగా, పేర్ల రవి ఉన్నారు.

## భూభారతిచట్టం అంబేద్కర్ ఆశయాలలో ఒకటి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**ప్రజాపక్షం/వేములపల్లి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక చట్టం భూభారతి చట్టం ద్వారా ధరణి వల్ల మోసపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకొని న్యాయం చేసే చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని శాసనసభ్యులు బిఎల్ఆర్ అన్నారు.శుక్రవారం మండలంలోని సల్కనూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా విడుదలవారీగా అమలు చేయడమే కాకుండా గత ప్రభుత్వం ధరణి అనే దొంగ చట్టంతో ప్రజలను దోచుకొని దాచుకున్న దంత బయటకు తీసి ప్రజలను ఆదుకునే విధంగా నూతన చట్టాన్ని కి రూపకల్పన చేయడం అద్భుతంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఎండగట్టి సాదా బైనామాలు వివాద పద గొడవలు రాకుండా వాయువాటాల విషయంలో న్యాయం జరిగేలా ఈ జిల్లాలో మహిళా కలెక్టర్ గా మాట ఇస్తున్నానని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్రతం పట్టడానికి రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రకటించారని ఈ రాష్ట్రంలో బాధ్యతలతో పాటు ప్రతి ఒక్కరి అక్కుని కాపాడే దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని దానికి నిదర్శనం ఒక కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఈరోజు ఎమ్మెల్సీగా ఎదగడమే అందుకు నిదర్శనం అని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ పుష్పలత ఎంపీడీవో శారదా దేవి ఏఈఓ నితిన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలి జగన్ రెడ్డి బొంత పుల్లయ్య గౌరు రమేష్ కి ఎల్లయ్య పళ్ళ అశోక్ రైతులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాజీపురం బ్రిడ్జికి శ్రావణి మనీషా కల్పనలతో కూడిన పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని హాజీపురం షామీర్పేట్ వాగు మీద నిర్మించిన బ్రిడ్జికి మానవ మృగం చేతిలో అత్యాచారానికి హత్యకు గురైన శ్రావణి మనీషా కల్పనల పేరు పెట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నాగినేనిపల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఫకీరు రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. హాజీపురం గ్రామంలోని మర్రిబావి తెట్టబావుల్లో మానవ మృగం చేతిలో అత్యాచారంతో పాటు దారుణ హత్యకు గురైన శ్రావణి మనీషా కల్పనల పేర్లు హాజీపురం బ్రిడ్జికి నామకరణం చేస్తే వారి ఆత్మకు శాంతి చేకూరడంతో పాటు బ్రిడ్జి రూపంలో వెలుగులు నింపిన చిన్నారుల పేర్లను హాజీపురం గ్రామస్తులతో పాటు బొమ్మలరామారం మండల ప్రజలు చిరకాలం గుర్తించుకుంటారని వారన్నారు. అభం శుభం తెలియని చిన్నారులు మానవ మృగం సైకో శ్రీనివాస్ రెడ్డి చేతిలో అత్యాచారానికి హత్యకు గురై ఆరు సంవత్సరాలు గడిచిన విషాద సంఘటనను మరొకసారి గుర్తు చేసుకుంటూ శుక్రవారం హాజీపురం గ్రా మంలో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అత్యాచారానికి హత్యకు గురైన పాముల శ్రావణి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మంచాన బారిన పడడంతో వారి కుటుంబాన్ని బిజెపి నాయకులు పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈశ్వర్ గౌడ్, మాజీ జనరల్ సెక్రటరీ భీమ్రాజ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహ రెడ్డి, యువమోర్చా నాయకులు గుర్రం ప్రవీణ్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, టిల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి

**ప్రజాపక్షం/నూతనకల్:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు న్యామైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బక్క హేమ్లాతండ, టీక్యాతండాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకవచ్చిందన్నారు. రైతులు మట్టి పెల్లలు, తాలు, చెత్త చేదారం లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి ప్రభుత్వ మద్దతు ధర రూ. 2320లు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ సాయి ప్రసాద్, సెర్ఫ్ సిసి సూరారపు సరస్వతి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు దామోదర్ నాయక్, లకుపతి, వీరన్న నాయక్, జి వెంకన్న, బాల్ సింగ్, జలేందర్ నాయక్, బాల్య, పంతుల, సోమిరెడ్డి పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌ను కలిసిన మాదిగ జెపిసి నాయకులు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** మాదిగ వర్గీకరణను ఎలాంటి ఒడుగుదుడుకులు లేకుండా న్యాయమైన ధోరణిలో ప్రభుత్వం వారికి నివేదికను అందజేసిన మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీం అక్తర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని డాక్టర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ సేవా సంఘం, మాదిగ సంఘాల జేఏసీ చైర్మన్ కత్తుల జగన్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీం అక్త ర్ ని మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ వర్గీకరణను ఎలాంటి ఒడుగుదుడుకులు లేకుండా న్యాయమైన ధోరణిలో అన్ని వర్గాల ప్రజలు మెచ్చే విధంగా నచ్చే విధంగా చేసి ప్రభుత్వం వారికి నివేదికను అందజేసి వర్గీకరణ ఫలాలను మాదిగ జాతికి అందించినటువంటి ఉన్నతమైనటువంటి వ్యక్తి షమీం అక్తర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వర్గీకరణ అంశం చట్ట రూపంలో అందించి మా భవిష్యత్తుకు బంగారు బాట చేసినటువంటి షమీం అక్తర్ మేలును దళిత సంఘాల సంఘాలు మరువలేరు అన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ సేవా సంఘం మాదిగ సంఘాల జేఏసీ నాయకులు వంటపాక యాదగిరి,భాషపాక హరికృష్ణ, పెరిక అంజయ్య, శివరామకృష్ణ,పందుల రాజు, విరిగి ప్రసాద్,కత్తుల సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) పాదయాత్ర మహాధర్నాను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** జిల్లా ప్రజల సమస్యల సాధనకై ఈ నెల 28న నిర్వహించే చలో కలెక్టరేట్ సిపిఎం పాదయాత్ర మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, తుర్కపల్లి మండలకేంద్రంలోని తెలంగాణ విగ్రహంవద్ద శుక్రవారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకులు మారుతున్నా కానీ, పాలనాతీరు మారడం లేదని, ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మండిపడ్డారు. బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, ఆవుల కలమ్మ, తూటి వెంకటేష్, కోట నాగరాజు, లక్ష్మి, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం, రుక్నాదం, గోల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలంలోని ఉప్పల క్యాంపులో ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య బిఆర్ఎస్‌వి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ పిడికెడు మందితో ప్రారంభించి ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు. సాధించిన తెలంగాణను 10 సంవత్సరాలు దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన చరిత్ర కెసిఆర్ పార్టీదే అని అన్నారు. ఈనెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా వర్ధిల్లింది. సంవత్సరన్నర కాలంలోనే వికాస తెలంగాణను అంధపాతాళానికి తొక్కిన రాక్షస రేవంత్‌రెడ్డి సర్కార్. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. పార్టీ పుట్టి 25 ఏళ్లు పురుడు పోసుకున్న సందర్భంగా వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను యావత్తు దేశమే ఎదురుచూస్తున్న సందర్భంగా మనం ప్రతి ఒక్కరు కూడా ప్రతిరోజు ఊరు వాడలో పదేళ్ల కాలంలో జరిగిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఇంటింటికి వివరించే కార్యక్రమాన్ని తీసుకుని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యన్న, లతీఫ్, రాజు, చిన్న, ఈరన్న, సాయన్న, వెంకటన్న, గౌరన్న, శ్రీను, అరుణ్, చిన్నతిమ్మి, బాలు తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ జోరుగా అధికారులకు మామూళ్లు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** లైసెన్సుదారుని దుకాణం నుంచి నేరుగా బెల్ట్ షాప్ యజమానులు మద్యం తీసుకొచ్చి గ్రామాల్లో వైన్స్ మాదిరిగా రెస్టారెంట్ పెట్టి అన్ని వసతులు, సౌకర్యాలతో బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగించారని బెల్ట్ షాపుల నిర్వహణ నాయకులు విశ్వసనీయ సమాచారం. గ్రామాల్లో విచ్చలవిడిగా విద్యార్థుల సైతం మద్యం సేవిస్తూ జీవిస్తూ జీవితాలను పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. బెల్ట్ షాపులలో ఎమ్మార్పీ రేటు కంటే 40 రూపాయలు అదనంగా సొమ్ము వసూలు చేస్తూ అమ్మకాలు నిర్వహిస్తున్నారు. పోలీసు ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ అక్రమ వసూళ్ల కోసమే తప్ప పర్యవేక్షణ బాధ్యత ఉండడం లేదని విమర్శలు ఉన్నాయి. బెల్టు షాపులో ఎక్కువ వసూలు చేస్తున్నారని ప్రశ్నించిన కస్టమర్స్‌ని అందరికీచ్చుకోవాలి కదా అని సమాధానం యజమానులు దగ్గర నుంచి వస్తుంది. ప్రతి నెల నెల ఇవ్వకపోతే అక్రమ కేసులు మా మీద బలాయించి ఇబ్బందులు గురి చేస్తారనే బెడద ఉంది. ముందస్తుగా ఆలోచనతో గ్రామంలోని బెల్ట్ షాపులు అందరూ కలిసి నెలకు సరి పడ్డ సొమ్ము ముందుగానే చేతిలో పెట్టి పంపిస్తారు. ఇదంతా ఇల్లీగల్ బిజినెస్ అంటూ అనేక సమస్యల మధ్యన జాగ్రత్తగా వివరిస్తూ తమ వ్యాపారాన్ని నిర్వహిస్తునే పరిస్థితులు ఉన్నాయని వాపోయారు. కానీ మధ్యప్రియులకు మాత్రం ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ అమ్మడం వలన అధిక సొమ్ము చెల్లించి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైన్స్ దుకాణాలు పోలీసు బెల్ట్ షాపుల నిర్వహణ ప్రతి విషయంలోనూ అక్రమాలు చోటు చేసుకుంటూ మధ్యప్రియులకు మాత్రం జోబులో చిల్లిగవ్వ కూడా మిగిల్చిన పరిస్థితి ఉంది.




# హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో చిన్నారులకు విబిఎస్

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** పిల్లలకు మానసిక ప్రశాంతత కోసం సమ్మర్ క్యాంపులు దోహదపడతాయని పాస్టర్ బందీల డానియల్ పేర్కొన్నారు. మే సెలవులను పురస్కరించుకొని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మిర్యాలగూడ రోడ్డులో గల హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో మూడు రోజుల పాటు చిన్నారులకు విరామ బైబిల్ క్యాంప్ ను నిర్వహించారు. శుక్రవారం రెండవ రోజు చిన్నారులకు పలు అంశాల పైన అవగాహన కల్పించారు. అనంతరం బైబిల్ కి సంబంధించిన పలు విషయాలను కథల రూపంలో వివరించారు. అదేవిధంగా పలు సామాజిక అంశాలను వివరిస్తూ వారిని చైతన్యపరిచారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలు పాటల పైన నృత్యాలను నేర్పిస్తూ పాటలు పాడుతూ అలరింపజేశారు . అనంతరం పాస్టర్ బందిల డానియల్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పిల్లలు పాఠశాలలలో ఒత్తిడికి గురైన సందర్భంలో పిల్లలకు మానసి క ప్రశాంతత కోసం ఆటపాటలతో వారిని సంతోషంగా ఉంచడం కోసం ఇలాంటి క్యాం ప్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపు లో దాదాపు 300 మంది చిన్నారులు పాల్గొన్నారని ఈ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని శనివారం ముగిస్తుందని ఇలాంటి క్యాంపులు చిన్నారులకు జ్ఞానాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ



**ప్రజాపక్షం నల్లగొండ టౌన్:** ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట పానగల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభించి రామగిరి, ప్రకాశం బజారు, దేవరకొండ రోడ్ పాత బస్తి మీదుగా గడియారం సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్.. మందడి సైది రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ లు అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి , సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, దండంపల్లి సత్తన్న, సూర మహేష్, రంజిత్ వింజమూరు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బిసి గురుకుల(మహిళ) డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, ఎంపిసిఎస్, ఎంబి జడ్జి, బికాంసిఎ, బిఎ(ఇఎచ్‌పి) కోర్సుల్లో ప్రవేశాలు ఉన్నట్లు చెప్పారు. మే 5లోపు మహిళ విద్యార్థినీలు మీ సేవలో www.mjptbcwreis. telangana. gov.in ద్వారా రూ. 200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 8801961116, 9490704984ను సంప్రదించాలని తెలిపారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/డిండి :** ఈనెల 27వ తేదిన బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఈ నెల 27 ఆదివారం నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సభకు డిండి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గుర్తు తెలియని మృత దేహం పడి ఉన్నట్లు శుక్రవారం ఆసుపత్రి సిబ్బంది స్దానికులు పోలీసులకు సమాచారం అందించారని డిండి సర్కిల్ సిఐ సురేష్ తెలిపారు. చనిపోయిన వ్యక్తి బ్లూ కలర్ పాయింట్, గోధుమ రంగు షర్ట్ ధరించాడని ఆచూకి తెలిసినవారు వివరాలను డిండి ఎస్ఐ సెల్ 8712670223, సిఐ సెల్ 8712670155 సమాచారం తెలపాలని సిఐ తెలిపారు.


# 108,102 వాహనాలను ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/గద్వాల్:** గద్వాల జిల్లా 108,102 పార్థివ వాహనాలను తెలంగాణ రాష్ట్ర ఫ్లీట్ హెడ్ గిరీష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్య పాల్గొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు గద్వాల్ హస్పిటల్ 108 అంబులెన్స్ రికార్డులను అంబులెన్స్ పరికరాల యొక్క పనితీరును సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించడం జరిగింది. అదే విధంగా 102 అమ్మ ఒడి వాహనాన్ని కూడా తనిఖీ చేయడం జరిగింది. గర్భిణీలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు. అదే విధంగా వాహనాన్ని నిర్వాహణాన్ని కూడా సరిగ్గా చేసుకోవాలని వివరించారు. అంబులెన్స్‌లను జాగ్రత్తగా నడపాలని ఎల్లప్పుడూ ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీలు, పైలట్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనతో విసుగు చెందిన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గంగి మాన్ దొడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనమంతు నాయుడు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారు డిఎపి నర్సింహులు, ఉప సర్పంచ్ సద్దాల ఆంజనేయులు, కావాలి రాముడు, మెకానిక్ పరశరాముడు, తూం నర్సింహులు, నర్సింహులు, ఎం పెద్ద నర్సప్ప, కావలి నాగేష్, చిన్న గజన్న, చిన్న నర్సింహులు, సద్దాల యరన్నా, కుంటి రాముడు కె ఈరన్న, కె తిమ్మప్ప కరెప్ప, ఎం.రాముడు ఎం తిమప్ప, ఎం పెద్ద తిమ్మప్ప, నల్లారెడ్డి, జైపాల్ ఎం జమన్న, కృష్ణ, నర్సింహులు, ఆంజనేయులు, కొత్తబాయ్ ఈరన్న, మాజీ వార్డు మెంబర్లు తదితరులు ఈకార్యక్రమంలో అంగడి బస్వారాజు, మోనేష్, జయసింహ పాల్గొన్నారు.



# తాను చదివిన కళాశాలకే ప్రిన్సిపాల్‌గా..

**-మహిళా కళాశాల అభివృద్ధిపై పద్మావతి ముద్ర**









**ప్రజాపక్షం/ఖమ్మం :** తాను చదివిన కళాశాలకే ప్రిన్సిపాల్‌గా కళాశాల అభివృద్ధిపై తనదైన ముద్ర వేశారు. విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండటంతో పాటు ఆర్థిక సామాజికంగా ఎదగాన్న కాంక్షతో పనిచేశారు. ఆత్మరక్షణకు కరాటే, యోగా వంటివి నేర్పడంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుటకు కృషి చేశారు. ఆమె మహిళా కళాశాల ప్రిన్సిపాల్ గుత్తా పద్మావతి. తాను చదివిన కళాశాలకే ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా నిలపడంతో పాటు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు. ఖమ్మంజిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో దిగువ మధ్యతరగతి రైతు కుటుంబంలో గుత్తా కృష్ణమూర్తి వరమ్మ దంపతులకు 1964లో జన్మించిన పద్మావతి ప్రాథమిక విద్యను పాతర్లపాడులోనూ, ఉన్నత విద్యను నాగులవంచ హైస్కూల్‌లోనూ అభ్యసించారు. ఇంటర్, డిగ్రీ ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాలలో పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి పట్టా పొందారు. 1998 నుండి 2012 వరకు మహిళా జూనియర్ కళాశాల లెక్చరర్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జన్మభూమి కార్యక్రమానికి నోడల్ అధికారిగా పద్మావతి పనిచేశారు. 2012 నుంచి నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసిన పద్మావతి 2015లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ లెక్చరర్‌గా అవార్డు పొందారు. 2016 నుంచి 2018 వరకు నేలకొండపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, 2018 నుండి ఇప్పటి వరకు ఖమ్మం మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలపై విద్యార్థినిలు దృష్టిసారించేలా ఆమె కార్యక్రమాలను తీసుకుని విజయవంతంగా పని చేశారు. యువతరం కార్యక్రమాన్ని నిర్వహించి అప్పటి కలెక్టర్ కర్ణన్‌తో పాటు ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తో ప్రశంసలు పొందారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు అటు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటుకు కృషి చేశారు. కలెక్టర్లుగా పనిచేసిన కర్ణన్, విపి .గౌతమ్, ప్రస్తుత ముజమ్మిల్ ఖాన్ కూడా పూర్తి సహకారం అందించారు. కలెక్టర్ ప్రత్యేక నిధులతో కళాశాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులతో కలిసి కళాశాలలో పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించడంలో పద్మావతి సఫలీకృతమయ్యారు. వృత్తి విద్యా నైపుణ్యాన్ని పెంపొందించుటకు స్వచ్ఛంద సంస్థలు, చారిటబుల్ ట్రస్టు, ఐబిఎం, పూర్వ విద్యార్థుల సహకారంతో న్యాప్‌కిన్ మేకింగ్, టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్ తదితర వాటిలో విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. మున్నేరు మొత్తం గుర్రండెక్కతో నిండినప్పుడు మహిళా కళాశాల విద్యార్థినిలు గుర్రపుడెక్కను తొలగించడంలో ప్రధాన భూమిక పోషించారు. 2022లో బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్న పద్మావతి 2021 నుండి 2023 వరకు ఎంసెట్ రీజినల్ కో ఆర్డినేటర్‌గా పనిచేశారు. ప్రభుత్వ కళాశాలలో లైబ్రరీ, ఆడిటోరియం నిర్మాణానికి రూ. 10 కోట్లను మంజూరు చేయించడంతో పాటు ఇంటిగ్రేటెడ్ గర్ల్స్ హాస్టల్‌ను పద్మావతి మంజూరు చేయించారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాలకు రెండుసార్లు నాక్ ఏ గ్రేడ్ రావడంతో పాటు త్వరలోనే అటానమస్ స్టేటస్ వచ్చే అవకాశం ఉంది. పద్మావతి మహిళా కళాశాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ అధికారుల, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందుతున్నారు. తాను చదవడంతో పాటు తన తర్వాత, ఆ తర్వాత తరం కూడా ఉన్నత విద్యావంతులుగా రూపొందితే సమాజంలో గొప్ప మార్పు వస్తుందని నమ్మిన పద్మావతి ఆ దిశగా కృషి చేశారు.

# ఇల్లెందు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి

**-కేసుల పురోగతి, రికార్డుల పరిశీలన**
**- వేసవిలో దొంగతనాలు అరికట్టేందుకు పలు సూచనలు**





**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లెందు పోలీస్‌స్టేషన్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని కేసులో పురోగతి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణను కలియతిరుగుతూ సీజ్ చేసిన వాహనాలను డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి నమోదైన కేసుల పురోగతి, రౌడీషీటర్ల ప్రస్తుత కదలికల వివరాలును తెలుసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ పోలీస్ టెక్నాలజీ పరంగా ముందుందని, క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. డయల్ 100, బ్లూకోర్ట్, పెట్రోలింగ్ విభాగాల సిబ్బంది పనితీరును పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు. వేసవిలో అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలను చేయడం జరిగిందన్నారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి దొంగతనాలకు తావివ్వకుండా ఊర్లకు వెళ్లేవారు పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆప్రాంతాల్లో గస్తీ పెంచడం జరుగుతుందన్నారు. పట్టణంలో, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డీఎస్పీ ఎన్.చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు సూర్య, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియం ప్రాచుర్యానికి రెవెన్యూ అధికారులు సహకరించాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ట్రైబల్ మ్యూజియం ప్రారంభమైన నాటి నుండి నానాటికీ సందర్శకులు తాకిడి పెరుగుతున్నందున దానిని మరింత ప్రాచుర్యంలోనికి తెచ్చేందుకు రెవెన్యూ అధిఆకరులు తప్పనిసరిగా సహకరించాలని ఐటిడిఏ ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ మ్యూజియానికి సంబంధించిన స్టిక్కర్లను ఐటిడిఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం, ఆర్‌డిఓ ఛాంబర్ ఆర్డిఓ దామోదర్ రావుతో కలిసి రెవెన్యూ అధికారుల సమక్ష్యంల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్శకులు, పర్యాటకులను ఆకర్షించే విధంగా ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సందర్శకులు మ్యూజియాన్ని తిలకించి గిరిజన వంటకాలు రూచిచూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారని, మ్యూజియం ప్రాముఖ్యతను ఖండాంతరాలకు తెలియజేసేందుకు సంబంధిత రెవెన్యూ అధికారులు తమ ఆదీనంలో ఉన్న లాడ్జీలకు, ఇతర కార్యాలయాలకు తెలియజేసి మ్యూజియం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహశిల్దార్ అశోక్ కుమార్, జేడిఎం హరికృష్ణ, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి రైతుల పాలిట వరం : కలెక్టర్



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం రైతులకు వరము లాంటిదని జిల్లా కలెక్టర్ నితీష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం దామరచర్ల గ్రామంలో నిర్వహించినకార్యక్రమంలో భూభారతిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారత చట్టంలో ఇకపై అన్ని గ్రామాల్లో రెవిన్యూ రికార్డుల ఆధారంగా ఉంటుందని, ప్రతి గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని త్వరలో నియమించటం జరుగుతుందని, నేరుగా రెవిన్యూ అధికారి గ్రామాల్లో సందర్శించి రైతుల భూముల సమస్యలు పరిష్కారం చేపడుతారని తెలిపారు. అన్ని ఏజన్సీ చట్టాలకు లోబడి గిరిజన రైతుల భూములకు పట్టాలు ఇవ్వటం జరుగుతుందని, ఎవిధమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తెవాలని, హక్కులకు భంగం కలగ కుండా భూభారతి చట్టం రూపోందించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్డివో మధు, ప్రత్యేక అధికారి సంజీవరావు, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపిడివో అశోక్ తదితురులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణానికి సన్నాహాలు : ఐటిడిఏ పిఓ



**ప్రజాపక్షం/భద్రాచలం :** సరైన వసతులు, సదుపాయాలు లేక అనేక మంది క్రీడాకారులు మరుగున పడుతున్నారని, ఇందు కోసం భద్రాచలం పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఐటిడిఏ పిఓ బి రాహుల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య నగర్ డిఆర్‌సిసి ప్రక్కన ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ పట్టణాల నుండి మొదలుకుని పల్లెల వరకు ఎక్కడ చూసిన పిల్లలు ఆడుకుంటూ కనిపిస్తారని, కానీ ఇక్కడ క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ ఆడుకునేందుకు సరైన మైధానం లేక నిరుత్సాహానికి గురవుతున్నారని చెప్పారు. క్రీడాకారులను దృష్టిలో పెట్టుకుని సుందరయ్య నగర్‌లో ఉన్న ఐదు ఎకరాల భూమి క్రీడామైధానానికి అనువుగా ఉందీ లేనిది రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకుని తప్పని సరిగా స్టేడియం ఏర్పాటు చేసేందు ప్రణాళికలు రూపొందంచాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం సుందరయ్య నగర్‌లోని ఇందిరమ్మ కాలనీని సందర్శించి సొంత భూమి ఉండి ఇల్లు నిర్మించుకునే ఇందిరమ్మ లబ్దిదారులు త్వరగా పనులు మొదలుపెడితే ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివాసి గిరిజన మహానీయుల విగ్రహాలకు ఏమైన మరమ్మత్తులు ఉంటే ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ హరీష్, తహశిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింహారావు, ఏఓ శివ, గ్రామపంచాయితీ ఇఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎఐటియుసి కృషి



**ప్రజాపక్షం/ఇల్లెందు:** ఎఐటీయూసీ కృషి ఫలితమే జనరల్ మజ్దూర్లు ఇక నుంచి జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, శాఖా కార్యదర్శి మహమ్మద్ నజీర్ అహ్మద్‌లు పేర్కొన్నారు. స్థానిక విఠల్‌రరావు భవన్‌లో శుక్రవారం ఏర్పాటైన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు 14వేలమంది జనరల్ మజ్దూర్ల కోరిక ఈనెల 23న సింగరేణి సంస్థలో కేటగిరి1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లు ఇకపై జనరల్ అసిస్టెంట్‌గా నామకరణం చేస్తూ యాజమన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇటీవల జాతీయ స్థాయి వేజ్‌బోర్డు ఒప్పందంలో పేరు మార్పుకు తీససుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరాం తక్షణమే అమలు చేయాలని ఆదేశించడంతో సర్కులర్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈమేరకు మజ్దూర్లతో పాటు, కార్మికులు, కార్మికుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో శాఖా ఉపాధ్యక్షుడు దాసరి రాజారాం, కార్యవర్గ సభ్యులు మంచాల వెంకటేశ్వర్లు, బొల్లెద్దుల శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, దాట్ల వెంకటేశ్వర్లు, పి.యుగేంధర్,, బాణోత్ బాలాజీ, నూనె శ్రీనివాస్, టి.వెంకటేశ్వరరావు, చాంద్‌పాషా, ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.